నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం రాత్రి ఈ కాల్పు ల ఘటన జరిగినట్లు తెలుస్తోంది. | 1

హైదరాబాద్ లో మళ్లీ తుపాకుల మోత

తెలంగాణ

హైదరాబాద్ నగరంలో తుపాకుల మోత మళ్లీ కలకలం రేపాయి. నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం రాత్రి ఈ కాల్పు ల ఘటన జరిగినట్లు తెలుస్తోంది.

దుండగులు పోలీసుల నుంచి తప్పించుకుని పారిపోతుండగా పోలీసులు కాల్పులు జరిపినట్లు తెలుస్తుంది ఈ ఘటనలో ఒకరికి గాయాలైనట్లు పోలీసులు చెబుతున్నారు.

హైదరాబాద్ నగరంలో నిన్న రాత్రి నాంపల్లి రైల్వేస్టేషన్ దగ్గర ఓ వ్యక్తిపై పోలీసులు కాల్పులు జరిపారు. నాంపల్లి రైల్వే స్టేషన్ లో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో పోలీసులు అతన్ని ప్రశ్నించారు.

దీంతో ఒక్కసారిగా పోలీ సులపై గొడ్డలితో దాడికి యత్నించారు. ఆ తర్వాత పారిపోయేందుకు ప్రయ త్నించగా..వారిపై పోలీ సులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి.

అతన్ని ఉస్మానియా ఆసు పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వారంతా దోపిడీ దొంగలుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.